www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 5 ఫిబ్రవరి 2023



# వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం

- ❍రైతులను దివాళా తీయించే విధంగా కేంద్ర బడ్జెట్
- ❍సదస్సులో ప్రజా సంఘాల నాయకులు విమర్శ
- ❍ నిధులు పెంచాలని డిమాండ్

**ప్రజాశక్తి-నెల్లూరు**
కేంద్రం ప్రవేశ పెట్టిన 2023-2024 బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం జగిందని, రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులను పూర్తిగా దివాళా తీయించే విధంగా బడ్జెట్ ఉందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు విమర్శించారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ,సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు - కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగం, ఉపాధి చట్టానికి కేటాయించే నిధులు కోత విధించడాన్ని నిరసిస్తూ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజ నకంగా ఉంద న్నారు. ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులో భారీగా కోత విధించిం దన్నారు. 2022-23 సంవత్సరంలో సవరించిన బడ్జెట్లో ఆ పథకానికి రూ.89,400 కోట్లు కేటాయించి ఖర్చు చేస్తే ప్రస్తుత బడ్జెట్లో 33 శాతం మేరకు కోత విధించి రూ. 60 వేల కోట్లు కేటాయించడం దారుణ మన్నారు. కేటాయింపు వల్ల రాష్ట్రానికి వెయ్యికోట్ల మేరకు నష్టం చేకూరు తుంద న్నారు. గడిచిన కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు సక్ర మంగా కేటాయించకపోవడం వల్ల ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు వేతనాలు బకాయి ఉందన్నారు. ఒకే దేశం.. ఒకే కార్డు కింద నగదు బదిలీ పథకం అమలు చేసేందుకు కేంద్రం రాష్ట్ర ప్రభు త్వాలపై ఒత్తిడి తీసుకొస్తుందన్నారు. దీని వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఎరువుల సబ్సిడీపై కోత విధించడం వల్ల ఎరువుల ధరలకు రెక్కలు వస్తాయని, దీని వల్ల రైతులపై మరింత భారం పెరుగు తుంద న్నారు. ఇప్పటికైనా నిధులు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సదస్సుకు హాజరైన పలువురు మాట్లాడుతూ సమస్యల సాధన కోసం ఏప్రిల్ 5న నిర్వహి ంచ తలపెట్టిన కార్యక్ర మానికి రైతులు, వ్యవసాయ రంగ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎం సీనియర్ నాయ కులు చంద్ర రాజగోపాల్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కటారి అజయ్ కుమార్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూలివెంగయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివి ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

### నగరంలో నిరసన ప్రదర్శన

తొలుత ఆయా సంఘాల ఆధ్వర్యంలో ముత్తుకూరు రోడ్డు సెంటర్లో బడ్జెట్ లో రైతు, కౌలు రైతు వ్యవసాయ కార్మికులకు బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు మాట్లాడుతూ ఒక పథకం ప్రకారం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు. అప్పగించే ఏర్పాట్లు చేస్తున్నారని విమర్శించారు. రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కిసాన్ సమ్మాన్ పథకానికి, ఎరువుల సబ్సిడీకి, ఆహార భద్రతకు కేటాయించే నిధులపై కోత విధించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయ రంగాలకు సంబంధించిన పథకాలకు నిధుల కేటాయింపు పెంపుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నిరసన ప్రదర్శన చేస్తున్న నాయకులు

# అటో.. ఇటో..ఎటో..!

మారుతోన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో రాజకీయం వేడెక్కింది..ఉమ్మడి 10 నియోజకవర్గాల్లో రెండు నియోజకవర్గాల ఎంఎల్ఎలు అధికార వైసిపిని వీడారు. తాము ఇక ప్రభుత్వంలో కొనసాగలేమని వెంకటగిరి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎలు తెగేసి చెప్పారు. ఇంతవరకు బాగున్నా ఇప్పుడు ఇటీవల ఎన్నికైన ప్రజా ప్రతినిధుల పరిస్థితి సంకరంగా మారింది. అటు వెళితే ఇటు పరిస్థితి ఏమిటీ, ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు ఎలా వస్తాయి. ఎవరితో వెళితే ఎవరికి కోసం వస్తుంది అనే విషయాలు తీవ్ర రచ్చగా మారింది. ఇదే సమయంలో ఈ రెండు నియోజకవర్గాల్లో పనిచేసే అధికారుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లడానికి కొందరు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరో ఏడాది ఉండడంతో ఏం జరుగుతుందోననే భయం వెంటాడుతోంది.

- ❍కార్పొరేటర్ల సంకట స్థితి
- ❍భారీగా బిల్లులు పెండింగ్
- ❍అధికారుల పరిస్థితి దయనీయం

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**
ప్రశాంతంగా ఉంటే జిల్లాలో ఇప్పుడు రాజకీయ చదరం సాగుతోంది. రాయలసీమ జిల్లాలో ఫ్యాక్షనిజం హడలి పుట్టిస్తుందని అందరూ అంటుంటారు. ఇప్పుడు సింహపురి రాజకీయం రాష్ట్ర రాజకీయాలను హడలెత్తిస్తోంది. ఇద్దరు ఎంఎల్ఎలు పార్టీ మారుతున్నారు. మరికొందరు అదే బాటలో పయనించడానికి సిద్ధమవుతున్నారు. ఇది ఆకస్మికంగా జరిగిన పరిణామం కాదు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను అంచనా వేసిన ఎంఎల్ఎలు ముందుగానే సర్దుబాటు చేసుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది. తొలిత సీనియర్ రాజకీయ నేత వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి అధికారపార్టీపై సున్నిత విమర్శలు చేశారు. ముందుగానే గుర్తించిన వైసిపి అధిష్టానం ఆయను పక్కన పెట్టింది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఎంఎల్ఎను పక్కన పెట్టింది. ప్రభుత్వ, పార్టీ కార్యాక్ర మాలకు ఆయనను దూరంగా పెట్టాలని వైసిపి అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా అధికారుల నుంచి, మండల స్థాయి వరకు అధికారులు ఆదేశాలు అమలుచేస్తున్నారు. ఆనం రామ నారా యణరెడ్డి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటు న్నారు. నియోజకవర్గంలోని ఎంపిపిలు, ఎంపిటిసిలు, మున్సిపా లిటీల్లో కౌన్సిలర్లు, జెడ్పిటిసిలు అందరూ ఒకప్పుడు ఆనం వెంట నడిచారు. ఇప్పుడు ఆయనతో తిరిగే పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన చెందుతు న్నారు. మరో 15 నెలలు అధికారం ఉండడంతో ప్రజాప్రతినిధులు ఆచీతూచీ అడుగులేస్తున్నారు. ఎంఎల్ఎ వెంట వెళితే బెదిరింపులు, అవమనాలు ఎదుర్కోవాల్సిఉంటుంది. ప్రభుత్వం నుంచి రావాల్సిన చిన్నపాటి నిధులు అందకుండా అడ్డుపడే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో వెంకటగిరి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎం చేయాలి, ఎలా వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి ఎవరినీ తనతో రావాలని ఒత్తిడి తీసుకురావడం లేదు. ఎంఎల్ఎ పరిస్థితి దయనీయంగా ఉంది. కింద స్థాయి నాయకులు, కార్యకర్తలు వస్తే మరింత ఇబ్బందులు పడాల్సి వస్తుందనే ఆందోళన అక్కడ వారిలో కనిపిస్తుంది. ఆనం రామనారాయణరెడ్డి తన పదవీ కాలమంతా ఉంటే చివరిలో పార్టీ మారుతారని తెలుస్తోంది. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి వ్యవహారం కాస్త ఉద్రిక్తగా ఉంది. ఆయనపై రాష్ట్ర మంత్రులు, రీజియన్ కోఆర్డినేటర్లు, ఎంఎల్ఎలు అందరూ విరుచుకు పడుతున్నారు.మరో వైపు కడప ,ఇతర ప్రాంతాల నుంచి వైసిపి నేతలు బెదిరింపులకు దిగుతున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు పయనం ఎటు అనే విషయం ఉత్కంఠంగా ఉంది. నెల్లూరు కార్పొరేషన్లో మొత్తం 54 డివిజన్లు ఉన్నాయి. రూరల్ నియోజవర్గంలో మొత్తం 26 మంది కార్పొరేటర్లు ఉన్నారు. 18 మంది సర్పంచ్లు, 12 మంది ఎంపిటిసిలు, ఒక్క జెడ్పిటిసి ఉన్నారు. ఇందులో కోటంరెడ్డి శ్రీధర్రెడ్డితో ఎవరు కలిసివస్తారనే చర్చసాగుతోంది. 26 మంది కార్పొరేటర్లలో 22వ డివిజన్ కార్పొరేటర్ ఎం. విజయభాస్కర్రెడ్డి వైసిపిలోనే ఉంటానని చెప్పారు. మిగిలిన వారిపైనా ఒత్తిడి కొనసాగుతుందని తెలుస్తోంది. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో ఎక్కువ మంది వైసిపిలోనే ఉండేలా కనిపిస్తోంది. కార్పొరేటర్లు, సర్పంచ్లు గెలిచిన తరువాత ఇప్పటి వరకు వారికి ఎలాంటి ఆదాయంలేదని వాపోతున్నారు. చిన్న చిన్న పనులు చేసినా ప్రభుత్వం నుంచి బిల్లులు అందలేదు. ఆ బిల్లులు ఇప్పిస్తామని వైసిపి నేతలు ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో ప్రభుత్వం కన్నా శ్రీధర్రెడ్డి వ్యక్తిగతంగా వారికి ఎక్కువ సహాయం చేసినట్లు తెలుస్తోంది. అటు ఉంటారా, ఇటు ఉంటారా ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా తేలిపోతుందని శ్రీధర్రెడ్డి అనుచరులు అంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు మాత్రం వణికిపోతున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

## రేపు ఆదాల రాక..!

-ఘన స్వాగతానికి భారీ ఏర్పాట్లు
- ఆదాల శిబిరానికి ముఖ్యనేతలు

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి** :నెల్లూరు రూరల్ వైసిపి ఇన్ఛార్జ్ ఆదాల ప్రభాకర్రెడ్డి తన మార్కు రాజకీయం మొదలు పెట్టారు. నియోకవర్గంలో తన సత్తా చాటుకోడానికి వ్యూహాలు రచిస్తున్నారు. 2024 ఎన్నికల్లో అభ్యర్థి కూడా ఆయనే కావడంతో ముఖ్యనేతలు, కార్పొరేటర్లను తనవైపు తిప్పుకోడానికి ప్రయత్నాలు తీవ్రతరం చేశారు. అనేక తాయిలాలతోపాటు, భరోసా కల్పించినట్లు తెలుస్తోంది. నిన్నటి వరకు ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్రెడ్డితో కలిసి తిరిగిన ముఖ్యనేతలు ఆదాల ప్రభాకర్రెడ్డి శిబిరంలో ప్రత్యక్షమయ్యారు. కొందరు కౌన్సిలర్లు అదే బాటలో ఉన్నారు. ఇందుకు అనేక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. రూరల్ వైసిపిలో కీలకమైన నేతలుగా ఉన్న వ్యక్తులు ఒకొక్కరు ఆదాల శిబిరంలో చేరుతున్నారు. మార్కెటింగ్ మాజీ ఛైర్మన్ ఏసునాయుడు ఎన్నో ఏళ్ల నుంచి కాంగ్రెస్పార్టీలోని ఏ రోజు అధికారిక పదవి రాలేదు. శ్రీధర్రెడ్డి ఆయనను గుర్తించి పదవి ఇచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి ఆదాలతో ఉన్న సంబంధాలతో ఆయన మళ్లీ వెళ్లినట్లు తెలుస్తోంది. ఎవరు అధికారంలో ఉంటే అక్కడే ఉండే రూరల్ నాయకులు కోడూరు కమలా కర్రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, సన్నపురెడ్డి పెంచల్రెడ్డితోపాటు సీనియర్ నేత వైవి రామిరెడ్డి, కోటేశ్వరరెడ్డి, ఆదాల శిబిరంలో చేరారు. ఇక కార్పొరేటర్లు పైనా ఒత్తిడి కొన సాగుతోంది. ఎక్కువ మంది ఆదాల వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు కారణం ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులనే సమాచారం. ఇప్పటి వరకు సమాచారం మేరకు కార్పొరేటర్లు ఎం. విజయభాస్కర్రెడ్డి,1వ డివిజన్ నాగరాజు, 2డివిజన్ రామ్మోహన్రావు, 32వ డివిజన్ అవినాష్, 18వ వడివిజన్ అశోక్నాయుడు, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, ఎం.గౌరీ, తదితర పేర్లు వినిపిస్తున్నాయి. ఇదంతా పెరిగే అవకాశాలున్నాయి.

### రేపు ఆదాల రాక..!

నెల్లూరు రూరల్ ఇన్చార్జ్, ఎంపి ఆదాల ప్రభాకర్రెడ్డి రేపు సాయంత్రం నెల్లూరుకు రానున్నారు. ఇన్ఛార్జ్గా బాధ్యతలు తీసుకున్న తరువాత తొలిసారి నెల్లూరు రానున్నారు. తిరుపతి విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 4 గంటలకు బుజబుజ నెల్లూరు చేరుకుంటారు. బాలాజీ స్టీల్స్ నుంచి రెండు వేల స్కూటర్లతో ఘన స్వాగతం పలక నున్నారు.అక్కడ నుంచి ర్యాలీ విఆర్సి మీదుగా రామూర్తినగర్లోని ఆయన నివాసానికి చేరుకుంటారు. తమ సత్తా చూపేలా ఘన స్వాగతం పలకాలని ఆదాల అభిమానులు, వైసిపి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు.

## అవగాహనతో కేన్సర్ నివారణ : కలెక్టర్

**ప్రజాశక్తి -నెల్లూరు** :ప్రజలందరూ కేన్సర్ వ్యాధిపట్ల అవగాహన కలిగి మంచి ఆహారపు అలవాట్లతో పాటు ప్రాథమిక వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యమైన జీవన విధానాన్ని కొన సాగించాలని కలెక్టర్ కె.వి.,ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు.శనివారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి కరెంట్ ఆఫీసు సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీని కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. సిద్దా నాయక్, వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. :అవగాహనతోనే కేన్సర్ను దూరం చేయవచ్చని ఆస్పత్రి మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలిపారు. శనివారం నగరంలోని అపోలో స్పెషాలిటీ ఆస్పత్రిలో ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విలేకర్లతో మాట్లాడారు.అపోలో ఆస్పత్రి సీనియర్ ఆంకాలజీ వైద్యులు డాక్టర్ హరిత సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మనిభిరాం మాట్లాడుతూ ప్రతి ఎటా ఫిబ్రవరి 4వ తేదీని క్యాన్సర్ దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు.
మెడికవర్లో. .అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్ల కారణంగా క్యాన్సర్ వ్యాధి విపరీతంగా వ్యాపిస్తోందని, క్యాన్సర్పై అవగాహన పెంచడంతోపాటు కళంకాన్ని రూపుమాపడమే లక్ష్యంగా మెడికవర్ హాస్పిటల్స్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆవైద్యశాల మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రంగరామన్ అన్నారు. శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ వైద్యశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## సమగ్ర భూ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు** :తోటపల్లిగూడూరులో శనివారం డ్రోన్ కెమెరా ద్వారా అధికారులు రీ సర్వే ప్రారంభించారు. తహాశీల్దార్ (ఎఫ్ఏ సి) శివయ్య, ఆర్ఐ సునీల్ రెడ్డి, సర్వే ఆఫ్ ఇండియా మహ్మద్ అలీ, మండల సర్వేయర్ విజయ్ కుమార్, విఆర్వో శీరం శ్రీనివాసులు పర్యవేక్షణలో డ్రోన్ సర్వే ప్రక్రియ జరిగింది. మాజీ జెడ్పిటిసి రంజీవి గౌడ్, ఎఎంసి డైరెక్టర్, జై గౌడ్ జిల్లా ఉద్యమం జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, పాకం ప్రవీణ్ కుమార్ తిలకించారు.

## జగనన్న లే అవుట్లలో పరిశీలన

**ప్రజాశక్తి - వెంకటాచలం** :జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గహ నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల ప్రత్యేక అధికారి ఉషారాణి పేర్కొన్నారు. మండలంలోని నిడి గుంట పాలెం, గుడ్లూరి వారి పాలెం, పూడిపర్తి గ్రామాలలో శనివారం ఆమె జగనన్న లేఅవుట్లను పరిశీలించారు. హౌసింగ్ ఎఈ వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖ ఎఇ అనిల్ వర్క్ ఇన్స్పెక్టర్ అక్మల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.
**నెల్లూరు** : జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసిన గహాలను ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఆదేశించారు. శనివారం “హౌసింగ్ డే” ను పురస్కరించుకుని స్థానిక వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలోని జగనన్న కాలనీ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.

## గృహాలు పరిశీలన

**ప్రజాశక్తి-వలేటివారిపాలెం** :మండలంలోని వలేటివారిపాలెం, నేకునాంపురం, పోకూరు గ్రామాల్లో పిఎంఎవైజి పథకం కింద నిర్మిస్తున్న గృహనిర్మాణాలను శనివారం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, మండల ప్రత్యేకాధికారి కనకదుర్గా భవాని పరిశీలించారు. ఆమె వెంట ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, గృహనిర్మాణ శాఖ వర్క్ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## 'మాలకొండ' ఆదాయం రూ. 9 లక్షలు

**ప్రజాశక్తి-వలేటివారిపాలెం** :మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో భక్తుల నుండి వివిధ రూపాల్లో శనివారం రూ. 9,71,567 లక్షలు ఆదాయం సమకూరినట్లు సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేకదర్శనం ద్వారా 2102 మంది దర్శించుకున్నారు. లడ్డూ ప్రసాదం అమ్మినందుకు రూ. 1,96,905తో పాటు అన్నదానంకు రూ. 2,64,852తో పాటు వివిధ రూపాల్లో పై ఆదాయం సమకూరింది.

## మెరుగైన విద్యుత్ సరఫరాకు కృషి

**నెల్లూరు** :విద్యుత్ శాఖలో పనిచేసే ప్రతి అధికారి, ఉద్యోగి రెండు విషయాలను ఖచ్చితంగా పాటించాలని, ప్రప్రథమంగా వినియోగదారులకు నాణ్యతతో కూడిన విద్యుత్తు సరఫరా చేసేందుకు కృషి చేయాలన్నారు. శనివారం ఆయన విద్యుత్తు భవన్లో జిల్లా అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.

# నన్ను గెలకొద్దు.. బెదిరిస్తే బెదరను..!

## కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**
వైసిపిలో కొనసాగడం ఇష్టంలేక మౌనంగా నిష్క్రమించానని, నా వ్యక్తిత్వాన్ని శంకించేలా మాట్లాడుతూ నన్ను గెలుకుతున్నారని, మీరు బెదిరిస్తే బెదిరిపోనని నెల్లూరురూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తన అనుచరులచే బెదిరింపు కాల్ చేయి స్తున్నారని, కడపకు చెందిన అనిల్ అనే వ్యక్తి గతకు ఫోన్ చేసి నెల్లూరు రోడ్లలో ఈడ్చుకుపోతానని బెదిరిస్తున్నార న్నారు. సజ్జల రామకృష్ణారెడ్డిని అంటే ఇలా చేస్తానని చెప్పడం చూస్తే అర్థం అవుతుందన్నారు. నా జోలికి వస్తే నెల్లూరు నుంచి వీడియో కాల్స్ వస్తాయని హెచ్చరించారు. మా బావ కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా మాట్లాడాడు తున్నారని, ఎవరి కోసమో అలా మాట్లాడుతున్నారన్నారు. తాను బంధువునని.. మాట్లాడక పోతే బాగుండేదని అలా అంటున్నారన్నారు. గతంలో నీకు వీర విధేయుడినే..ఇప్పుడు కాదు
నన్ను నమ్మక ద్రోహం అంటున్నావని, నిన్ను జెడ్.పి.చైర్మన్ చేసిన ఆనం రామనారాయణ రెడ్డిని ఎందుకు విభేదించావని ప్రశ్నించారు. వై.ఎస్. జగన్ ఓదార్పు యాత్ర అప్పుడు ఏమి చెప్పావు మరిచిపోయావా అన్నారు. కాంగ్రెస్ మహాసముద్రం..జగన్ ఒక నీటి బొట్టు. జగన్ తో నడిస్తే ఎలాంటి భవిష్యత్తు ఉండదని చెప్పావుగా మరిచిపోయావా అని అన్నారు. అప్పుడు పొదల కూరులో వై.ఎస్.ఆర్.విగ్రహం పెట్ట నీయకుండా అడ్డుకున్నావు వై.సి.పి. ఎంఎల్ఏగా ఉంటూ చంద్రబాబు కాళ్లకు దండం పెట్టిందెవరు.. నువ్వు కాదా..చెప్పాలన్నారు. ముందు సిబిఐ ఎంక్వైయిరీ జరుగుతున్న నెల్లూరు కోర్టు దొంగతనం కేసు తేల్చుకో.. కాకాణి అన్ని వేళ్ల నీ వైపు చూపిస్తున్నాయి..నేను అధికారం కోసం చూసే వాడినైతే టిడిపి ప్రభుత్వంలోనే వెళ్లేవాడిన న్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానన్నారు. 22వ డివిజన్ కార్పొరేటర్ ఎం. విజయభాస్కర్రెడ్డి ఇంటికి వెళ్లిన మాట వాస్తమేనని, ఎందుకు ఇలా చేశావని అడిగితే ఇంట్లోకి తీసుకెళ్లి టీ ఇచ్చారని, తాగి వచ్చానని, తరువాత 5వ నగర పోలీసు స్టేషన్లో తనపై కేసు పెట్టించారన్నారు. చాలా మంది కార్పొరేటర్లు బెదిరింపులు ఎదుర్కొం టున్నారని, వాళ్లకు కార్పొరేషన్ నుంచి లక్షల రూపాయల బిల్లులు రావాల్సి ఉందన్నారు. ఎవరు వెళ్లినా ఉన్నా నియోజకవర్గంలో 90 శాతం మంది ప్రజలు తనతో ఉన్నారని చెప్పారు. తనను బెదిరించి అనిల్పై కేసు పెట్టనని, సుమోటా తీసుకొని కేసు నమోదు చేయొచ్చు నన్నారు. ఒక ఎంఎల్ఎని రౌడీ షీటర్ ఇలా మాట్లాడుతుంటే ఏం చేస్తున్నార న్నారు. తాను ఏమీ చేయకపో యినా కిడ్నాప్ కేసు పెట్టారని, హత్యాయత్నం కేసుపెట్టుకో వచ్చుకదా అన్నారు. ధూళిపాళ్ల నరేంద్ర.. .అచ్చెన్నా యుడు... అయ్యన్న పాత్రుడు.. విజయ్... రఘురామ కష్ణంరాజులను ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నారో చూస్తున్నాం.. అదే జరిగితే దానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఫోన్ ట్యాపింగ్పై న్యాయవాదులతో మాట్లాడుతున్నానని హోంశాఖను కలుస్తానని, లేదంటే కోర్టుకు వెళతానన్నారు. టిడిపిలో అవకాశం వస్తుందో రాదో చూద్దాం టికెట్లను చంద్రబాబు నిర్ణయి స్తారన్నారు. మార్చిలో నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి జాతర వైభవంగా నిర్వహిస్తామని, ఎవరు సహకరించినా లేకున్నా తానే నిర్వహిస్తానన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్రెడ్డి

### అన్న వెంటే ఉంటా

**మేయర్ స్రవంతి**
“ నేను శ్రీధరన్న వెంటే ఉంటా, ఆయన వద్దు అంటే ఇప్పుడే మేయర్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా. ఇది శ్రీధరన్న ఇచ్చిన గౌవరం” అయనే లేనప్పుడు నాకు ఇది అవసరం లేదు. ఎవరు ఉన్నా లేకున్నా నేను శ్రీధరన్న వెంటే ఉంటాను. నాకు అనేక ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఒక్కటే చెప్పా, నా నిర్ణయం మారదు.

## యువగళం పాదయాత్ర వలంటీర్లకు బూట్లు అందజేసిన శ్రీకాంత్

**ప్రజాశక్తి - కందుకూరు** : యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతానికి తన వంతు కషిగా తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎంఎల్సి టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాదయాత్రలో నడిచే యువతకు అదిదాస్ కంపెనీ బూట్లను అందజేశారు. శనివారం పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం వద్ద నారా లోకేష్ చేతుల మీదుగా వాలంటీర్ల కోఆర్డినేటర్ రవి నాయుడు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రణవ్తో కలిసి 110మంది వాలంటీర్లకు 3.5 లక్షల విలువ చేసి బోట్లను డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అందజేశారు. డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మా యువ నాయకులు నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని తన వంతు సహాయంగా బూట్లను అందజేశారని తెలిపారుపాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లోకేష్కు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని లోకేష్ పిలుపునిచ్చినందుకు ప్రత్యేకంగా డాక్టర్ శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు.

## 6న కళ్యాణ మహోత్సవం

**పొదలకూరు** : స్తానిక శివాలయం వీధిలో ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి దేవస్థాన ఆవరణంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు సున్నా శ్రీనివాసులు, మల్లికార్జున్, ఆలయ పూజారి కష్ణ మోహనాచార్యులు శనివారం తెలిపారు. జయప్రదం చేయాలన్నారు.

## ప్రాణాలు తీసిన అతి వేగం

- -బైక్ను ఢీకొన్న కారు
- -తండ్రి, కుమార్తె దుర్మరణం
- -కుమారుడి పరిస్థితి విషమం
- -శోకసంద్రంలో గుండవోలు...

**ప్రజాశక్తి-రాపూరు**
అతివేగం ఇద్దరి నిండు ప్రాణాలను తీసింది.మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన జిల్లాలోని రాపూరు మండలం, వెలుగోను జంక్షన్ వద్ద శనివారం చోటుచేసు కుంది.పోలీసుల సమాచారం మేరకు.. మండలంలోని గుండవోలు గ్రామానికి చెందిన గంగోడి ప్రతాప్ తన కుమారుడు సిద్ధార్థకు జ్వరంగా ఉండడంతో రాపూరులోని వైద్యశాలకు తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇంట్లో ఉన్న తన కుమార్తె నేను వస్తానని తండ్రికి చెప్పడంతో బైక్పై ముగ్గురు బయల్దేరారు. రాపూరులో చికిత్స చేయించి తిరిగి గుండవోలు వెళుతున్నాడు.పెంచల కోన నుంచి రాపూరుకు అతి వేగంగా వెళుతున్న టిఎన్13కె1006 కారు వెలుగోను జంక్షన్ వద్ద బైక్ను ఢీకొంది. దీంతో తండ్రి గంగోడి ప్రతాప్ (37)కుమార్తె వైష్ణవి (11) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్రంగా గాయపడిన సిద్ధార్థను వైద్యచికిత్స నిమిత్తం నెల్లూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. సిద్ధార్థ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కుమారుడిని వైద్యశాలకు తీసుకెళ్లి రెండు గంటల్లో తిరిగి వస్తామని చెప్పి, వెళ్లిన భర్త, పిల్లలు తిరిగి ఇంటికి రాకపోవడంతో ప్రతాప్ భార్య ప్రభావతి బోరున విలపిస్తోంది. భర్త, కూతురు అక్కడికక్కడే మతి చెందడంతో ఆమె రోధన వర్ణనాతీతంగా ఉంది. కుమారుడు సిద్ధార్థ పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను ఎవరూ ఓదార్చలేక పోతున్నారు. దీంతో గుండవోలు గ్రామంలో విషాదఛాయలు అలము కున్నాయి. రాపూరు ప్రభుత్వ వైద్యశాలలో మతుడు ప్రతాప్, కుమార్తె వైష్ణవి మతదేహాలకు పంచనామా చేసి బంధువులకు అప్పగించారు. రాపూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కోటంరెడ్డికి భద్రత కుదింపు

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి** :నెల్లూరు రూరల్ ఎంఎల్ఎకు ప్రభుత్వం భద్రత కుదించింది.ఇటీవల వైసిపి వీడిన ఆయనపై పార్టీ అధిష్టానం కక్ష సాధింపు చర్యలకు దిగింది. రెండ్రోజుల నుంచి రౌడీషీటర్లు, వైసిపి నాయకులు కోటంరెడ్డిని బెదిరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కోటంరెడ్డికి భద్రత రెట్టింపు చేస్తారని అందరూ భావించారు. శనివారం ప్రభుత్వం ప్రస్తుతం కోటంరెడ్డికి ఇస్తున్న 2ప్లస్2 భద్రతను 1ప్లస్1కి కుదించారు. ఈసమాచారాన్ని ప్రభుత్వం కోటంరెడ్డికి తెలియజేసింది.

## అనధికారికంగా రేషన్ పంపిణీ

**ప్రజాశక్తి-వలేటివారిపాలెం** :మండలంలోని శింగమనేనిపల్లెలో అనధికార వ్యక్తి రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నాడు. గ్రామానికి కేటాయించిన రేషన్ షాపు ఓ మహిళ పేరుతో ఉంది. ఆ మహిళ కాకుండా, వారికి సంబంధించిన ఒకరు సరుకులు పంపిణీ చేస్తునారు. రేషన్ పంపిణీకి సంబంధించి ప్రభుత్వం వాహనాన్ని సమకూర్చింది. ఆ వాహనాల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సరుకులు తెల్లరేషన్కార్డు కలిగిన పేదలకు అందజేయాల్సి ఉంది. నిబంధనలకు వ్యతిరేకంగా రేషన్ బండిని ఒకచోట ఉంచి, సదరు అనధికారిక వ్యక్తి రేషన్ పంపిణీ చేస్తూ, పేదలకు పంపిణీ చేసే బియ్యంకు బదులు నగదును అందజేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు పరిశీలించి పేదలకు బియ్యం అందేలా చూడాల్సిన అవసరం ఉంది.

## టిప్పర్లు సీజ్

**ప్రజాశక్తి-గుడ్లూరు** :మండలంలోని చేవూరు దగ్గర జాతీయ రహదారిపై అధిక లోడుతో వెళ్తున్న రెండు గ్రానైట్ లోడ్ టిప్పర్లను జిల్లా విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుడ్లూరు పోలీస్స్టేషన్కు తరలించారు.సామర్థ్యానికి మించి ఎక్కువ లోడుతో గ్రానైట్ రాళ్లు తరలి స్తుండటంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## విరాళం అందజేత

**ప్రజాశక్తి -కందుకూరు** :అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం కోసం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. ఆలయ నిర్మాణం కోసం అమ్మవారి పాదాల చెంత ఉంచే సువర్ణ యంత్రానికి శనివారం ప్రకాశం జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ గ్రంధి మాధవి, నిడమనూరి రామకష్ణ భార్య మాధవి ఒక గ్రామ బంగారానికి గాను రూ.5505లు నగదు రూపంలో అమ్మవారికి కానుకగా నిర్మాణ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో మాదాల మాల్యాద్రి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ

**ప్రజాశక్తి -కందుకూరు** :కందుకూరు పురపాలక సంఘ పరిధిలో పాత కూరగాయల మార్కెట్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శనివారం భూమి పూజ జరిగింది. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకర్లతో మాట్లాడుతూ పురపాలక సంఘం ఆదాయ వనరులు సమకూర్చుటకుకొత్తగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్కు ఒకటి గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు 16 రూములు నిర్మిస్తున్నాము. ఈ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి పురపాలక సంఘానికి ఆదాయాన్ని చేకూర్చాలని దీన్ని నిర్మిస్తున్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్లు పూర్తయిన తర్వాత మరో రెండు చోట్ల మున్సిపాలిటీ స్థలాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కందుకూరు పురపాలక సంఘ అభివద్ధి కోసం రూ. 26.85 కోట్లు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మన కందుకూరు విస్తరణ 60.2 స్క్వేర్ కిలోమీటర్ల విస్తరణలో ఉందన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్తోపాటు, కోటారెడ్డి నగర్లో ఒక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మించామన్నారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### డివైఎఫ్ఐ, ఐద్వా

**ప్రజాశక్తి-నెల్లూరు** :బుజబుజ నెల్లూరులో 9వ తరగతి చదువుతున్న మేఘనపై అత్యాచారం చేసి యాసిడ్ పోసి ఆమె మృతికి కారకుడైన కామాంధుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా, డివైఎఫ్ఐ రూరల్ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం 30వ డివిజన్ మల్లయ్య గుంట ఐద్వా, డివైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో బండారు మేఘనకు నివాళిగా నిరసన చేపట్టారు. ఐద్వా, డివైఎఫ్ఐ సంఘం నాయకులు మాట్లాడారు.



## వేంపాడులో రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి-వరికుంటపాడు**

మండలంలోని వేంపాడు గ్రామంలో దర్గా దగ్గర సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కేన్సర్ డేను పురస్కరించుకొని మండల పరిధిలోని సచివాలయ సిబ్బంది, యువకులు నెల్లూరు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది మాట్లాడుతూ రక్తదానం తరచూ చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడగలిగే వారమై ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో డేగ శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లికార్జున రావు, మహేష్, రమేష్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-కెవైసి పూర్తి చేయాలి

**ప్రజాశక్తి-వరికుంటపాడు**

మండల పరిధిలోని భాస్కరపురం, రామాపురం, తూర్పు కొండారెడ్డిపల్లి గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రాజు రబీ సీజన్‌లో ఈ క్రాప్ చేసిన పంటలకు రైతులతో వెంటనే ఈ కెవైసి చేపించాలన్నారు. అలాగే గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ క్రాప్‌లో నమోదు చేసిన పంటలను సూపర్ చెక్ కింద పరిశీలించారు. మండలంలో ఇంకా ఎవరైనా రైతులు ఈ పంటలో నమోదు కాకపోతే వెంటనే వారిని నమోదు చేయాలని తెలిపారు. ఎరువులు ఆర్‌బికేలో అందుబాటులో ఉంచుకోవాలని పిఎం కిసాన్ ఈ కెవైసిని అర్హత గల ప్రతిరైతుతో చేయించాలని తెలిపారు. ఎడిఎ ఆఫీస్ నర్సోజీరావు, ఎఒ కిరణ్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు వెంకటేశ్వర్లు, అనూష, చంద్రశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## కేన్సర్‌పై అవగాహన

**ప్రజాశక్తి-కావలి**

ప్రపంచ కేన్సర్ దినోత్సవ సందర్భంగా శనివారం మిషన్ పింక్ హెల్త్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మహిళా వైద్య విభాగం సంయుక్త నిర్వహణలో కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలతోపాటు రాజీవ్‌నగర్‌లోని హెల్త్‌సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రొమ్ము, గర్భాశయ, ఊపిరితిల కేన్సర్‌పై అవగాహనతోపాటు నివారణ పద్ధతులను గురించి వైద్యులు వివరించారు. కార్యక్రమంలో ఏరియా వైద్యశాల వైద్యులు డాక్టర్ కిరణ్, డాక్టర్ విజయ శ్రీ, మిషన్ పింక్ హెల్త్‌కు చెందిన డాక్టర్ లక్ష్మీ వెంకట్, డాక్టర్ రమ్య, ఐఎంఎ మహిళ వైద్య విభాగ వైద్యులు డాక్టర్ ఉషారాణి, డాక్టర్ సరళ రాణి, డాక్టర్ ఎ.పద్మజ, డాక్టర్ ప్రమీల, డాక్టర్ నళిని, డాక్టర్ ఉష పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ప్రపంచ కేన్సర్ దినోత్సవ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ హసీమా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కేన్సర్ వ్యాధి జా గ్రత్తల గురించి కారణాలను వివరించారు. కేన్సర్‌పై నిర్మూలనకై అవగాహన కల్పించారు. కేన్సర్‌తో భయపడాల్సిన అవసరం లేదని తగిన జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ సిద్దం సుధాకర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

**ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్**

ఈ-క్రాప్ ప్రక్రియ ప్రతిఒక్క రైతు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జి.సుధాకర్ తెలియ జేశారు. శనివారం జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు మండలంలోని నెల్లూరు పాలెం గ్రామంలోని ఈ-క్రాప్ నమోదును జిల్లా వ్యవసాయ అధికారి జి సుధాకర్ రావు పరిశీలించారు. ఈ-కెవైసి ప్రక్రియను పరిశీలించారు. ఆత్మకూరు కె వెన్నెల పరిధిలోని శనగ పంటలను ఈ క్రాప్ డేటాలో నమోదు చూశారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పంట నమోదు చేయాలని సూచించారు. ఈ-క్రాప్ ప్రక్రియ ప్రతి ఒక్క రైతుకు త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు, ఎవిఎ కృష్ణవేణి, ఎడిఎ సర్వేశ్వరావు, రైతులు తదితరులున్నారు.

## వాహనాలు తనిఖీ

**ప్రజాశక్తి-మర్రిపాడు**

మండల కేంద్రంలోని నెల్లూరు ముంబై జాతీయరహదారిపై ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి శనివారం వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల వద్ద ధ్రువీకరణ పత్రాలు లైసెన్స్ ఇన్సూరెన్స్ తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 15 వాహనాలకు అపరాధ రుసుం విధించారు. ద్విచక్ర వాహనదారులు ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం జగన్ వెంటే మేకపాటి కుటుంబం

**ప్రజాశక్తి-కలిగిరి**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటే మేకపాటి కుటుంబం ఉంటుందని మండల వైసిపి కన్వీనర్ కాలం రవింద్రారెడ్డి పేర్కొన్నారు. కావాలనే కొన్ని మీడియా ఛానల్స్ వారు మేకపాటి కుటుంబంపై అసత్య ప్రచారం చేస్తున్నారని వారు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి విధేయులని తెలియజేశారు. జగన్‌మోహన్ రెడ్డి పిలుపుమేరకు తనప్రాయంగా ఎంఎల్ఎ, ఎంపి పదవులకు రాజీనామా చేసి వారితో నడిచిన వారని గుర్తు చేశారు. సిఎంతో మేకపాటి కుటుంబాన్ని దూరం చేసే కుట్రలు ఫలించవన్నారు.

## కామధేను పురస్కారాలు

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట**

మండలంలోని కొత్తూరు శ్రీ లలిత మహేశ్వరి ఆశ్రమంలో శనివారం మాజీ టిటిడి కార్యనిర్వాహక కార్యదర్శి కె.వి.రమణాచారి ముఖ్య అతిథులుగా 11వ కామధేను పురస్కారాలు వార్షికోత్సవ సంబరాలు లలిత మహేశ్వర ఆశ్రమ పీఠాధిపతి రామయణం మహేష్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు పీఠాధిపతులు విచ్చేసి అర్చకులను ఉద్దేశించి ప్రసంగించారు. మైపాడు రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో వారణాసి నాగభూషణం, సదాశ్రీ రామమూర్తి, పిఎస్ రామచంద్రరావు, శ్రీమాచార్యులు, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసశర్మ లక్ష్మీనారాయణ చార్యులు, పీఠాధిపతులు అర్చకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

**ప్రజాశక్తి-కావలి**

కావలి డివిజన్‌లోని కావలి, బోగోలు, జలదంకి, వింజమూరు, అల్లూరు, విడవలూరు మండలాల పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లోని 6 అంగన్‌వాడీ ఆయా పోస్టులకు శనివారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలను కావలి ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సౌజన్య, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ (బ్రిజేశ్), కావలి, వింజమూరు ప్రాజెక్టుల సిడిపిఒ, జలదంకి ప్రాజెక్టుల ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలకు మొత్తం 11మంది అభ్యర్థులు హాజరయ్యారు.

ఇంటర్వ్యూ చేస్తున్న ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరు పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో ఆత్మకూరు డివిజన్‌లోని ఐసిడిఎస్ శాఖలో ఖాళీలను భర్తీ చేయడానికి శనివారం ఆర్‌డిఒ కరుణకుమారి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. డివిజన్‌లోని 9 ఆయా పోస్టులు, అంగన్‌వాడీ 2 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ పోస్టులకు గాను 40 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటప్రసాద్ జిల్లా లెప్రసీ అధికారి, డాక్టర్ రాకేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహిమలూరు, సిడిపిఒలు విజయలక్ష్మి, లావణ్య, పద్మావతి, సూపర్‌వైజర్లు కేశవ నారాయణమ్మ, రత్నమ్మ, జ్యోతిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల షాపు వద్ద రైతులు ఆందోళన

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

పట్టణంలోని ప్రభుత్వ సబ్సిడీతో అందించే గ్రోమోర్ ఎరువుల షాపు ఎదుట శనివారం రైతులు ఆందోళన చేపట్టారు. గత మూడు రోజుల నుండి రైతులు ఎరువులు షాప్ చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్వర్ ఎరువులు ఇవ్వడం లేదంటూ కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు మద్దతుగా ఎపి రైతు సంఘం ఆత్మకూరు మండలం కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి రైతులు ఆందోళన నేపథ్యంలో ఉన్నతాధికారులతో మాట్లాడి ఎరువుల కోసం పడిగా పలు కాస్తున్న రైతులకు యూరియా అందించారు. ఈ సందర్భంగా లక్కు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న రైతుల కష్టాలు మాత్రం తినడం లేదని, కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎరువులు కోసం నానా తిప్పలు పడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందించే గ్రోమోర్ సెంటర్ వద్దకు వెళ్తే అక్కడ సర్వర్ సమస్య అంటూ మూడు రోజులుగా రైతులను ఉదయం, సాయంత్రం తిప్పుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని విమర్శించారు. ప్రయివేట్ షాపుల్లో టన్నుల కొద్ది ఎరువులు బస్తాలు రావడం సర్వర్‌తో పని లేకుండా అధిక ధరకు అమ్ముకుంటున్నట్లు, రూ.265 ఉండగా ప్రయివేట్ షాపులో రూ.400లకు అమ్ముతున్నారని తెలిపారు. అధిక ధరలతో కొనలేక ప్రభుత్వం నుండి ఎరువులు దొరగక రైతులు పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువుల అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

## పంటలు పరిశీలన

**ప్రజాశక్తి-మర్రిపాడు**

మండలంలోని పల్లవోలు రైతు భరోసా కేంద్రం పరిధిలోని మిరప, బొప్పాయి, పుచ్చ, పత్తి పంటలను శనివారం కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్ కుమార్ నాయక్ పరిశీలించారు. గ్రామాలలో మిర్చి పంటలో నల్ల తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున రైతులకు పలు సూచనలు ఇచ్చారు. తామర పురుగుతో పాటు ఆకుముడత వైరస్ తెగులును గమనించి తామర పురుగు నివారణకు ఒక ఏకరాకు ఫిప్రొనిల్ 400 మిల్లీలీటర్లు లేదా స్పైనోసాడ్ 50 మిల్లీలీటర్లు లేదా ఎసిటమాప్రిడ్ 40 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలుపుకుని పిచికారి చేయాలన్నారు. మిరప రైతులందరూ పసుపు, నీలం రంగు జిగురు అట్టలును ఒక ఏకరానికి 12-15 అమర్చాలని సూచించారు. అదేవిదంగా బొప్పాయిలో వైరస్ సోకిన మొక్కలను తీసివేసి కాల్చేయాలన్నారు. రసం పీల్చే పురుగులు ఎక్కువగా పత్తి పంటలను ఆశిస్తున్నందున వీటి నివారణకు ఒక ఏకరాకు మోనోక్రోటోపాస్ 320 మిల్లీలీటర్లు లేక ఇమిడాక్లోప్రిడ్ 80 మిల్లీలీటర్లు లేక ఫిప్రోనిల్ 400 మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు. ఆయనవెంట గ్రామీణ వ్యవసాయాధికారి సురేష్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

## పెన్షన్లు ఆపడం దుర్మార్గం

**ప్రజాశక్తి-కావలి** : నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయానికి టిడిపి కార్యకర్తలతో కలిసి వచ్చి లబ్ధిదారులకు పెన్షన్ నిలుపుదలపై అధికారులతో మాట్లాడారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయతీ ఒట్టూరు గ్రామ వాస్తవ్యులు నాగూర్‌కు వస్తున్న పింఛన్‌ను ఎందుకు నిలదీశారని ప్రశ్నించారు. కావలి ఎంపిడిఒ కార్యాలయంలోని అధికారులతో పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు ఎందుకు తీసివేస్తున్నారో తెలపాలన్నారు. టెక్నికల్ ప్రాబ్లం అని చెప్పి నిజమైన లబ్ధిదారులను అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం రోజుకి ఆపుదల చేసిన పెన్షన్‌ను తిరిగి ఇవ్వకపోతే ఎంపిడిఒ కార్యాలయాన్ని టిడిపి శ్రేణులతో ముట్టడి కార్యక్రమం చేపడతానని హెచ్చరించారు.

## గ్రీన్‌సిటీ అభివృద్ధిని సిఎం దృష్టికి తీసుకెళ్తా..

**ప్రజాశక్తి-కావలి**

కావలి బుడమగుంటలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్మించిన ఇందిరమ్మ గ్రీన్ సిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగనన్న దృష్టికి తీసుకుపోయి, అభివృద్ధి కోసం నిధులు తెచ్చి, పూర్తి చేయిస్తానని పేర్కొన్నారు. అందులో భాగంగా ఇందిరమ్మ గ్రీన్ సిటీలోని పేదల నివాసాలను, పలువీధులను, మౌలిక వసతులను పరిశీలించారు. ఇందిరమ్మ కాలనీలో ఉండే ప్రజలు పలు సమస్యలు అయన దృష్టికి తీసుకొచ్చారు. ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించి, సమస్యలు పరిష్కారమయ్యేలాగా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ 20వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావలికే వస్తున్నారని, గతంలోకూడా ఇందిరమ్మ కాలనీ సమస్యలను సిఎం దృష్టికి తీసుకుపోయానన్నారు. మళ్లీ కూడా సిఎం దృష్టికి తీసుకుపోయి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఇందిరమ్మ కాలనీకి డెవలప్మెంట్‌కు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు పొనుగోటి అనురాధ, జనిగర్ల మహేంద్రయాదవ్, మండలి కృష్ణారావు, పందిటి కామరాజు (సురేష్), తిరువీధి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న రామిరెడ్డి

## డిఎస్‌పి వెంకటరమణకు సత్కారం

**ప్రజాశక్తి-కావలి**

కావలి డిఎస్‌పి ఎం.వెంకట రమణను సింహపురి సంస్కృతి సమాఖ్య సభ్యులు శనివారం కావలి సబ్ డివిజన్ పోలీస్ అధికారి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింహపురి సంస్కృతి సమాఖ్య వ్యవస్థాపక కార్యదర్శి, ప్రముఖ ఇంద్రజాలీకులు జి.రాంజీ మాట్లాడుతూ జనవరి 24న నెల్లూరు టౌన్ హాల్‌లో జరిగిన తమ సంస్థ 27వ వార్షికోత్సవ సంక్రాంతి పురస్కారాల కార్యక్ర మంలో కావలి డిఎస్‌పి వెంకట రమణ అనివార్య కారణాల వల్ల పాల్గొనలేదని, అందువల్ల కావలికి వచ్చి పురస్కారం అందజేశామన్నారు. డిఎస్‌పికి కళలపై మక్కువ ఎక్కువని, ముఖ్యంగా జానపద కళాకారులను ప్రోత్సాహించే వారన్నారు. వారు గత 20సం వత్సరాల నుండి తమ సంస్థకు ప్యాట్రన్‌గా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సింహపురి సంస్కృతి సమాఖ్య సభ్యులు డి రవిప్రకాశ్, వి శ్రీనాథ్‌రెడ్డి, మధుసూదనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

**ప్రజాశక్తి-అల్లూరు**

దళితులకు చెందాల్సిన పథకాలన్నీ రద్దు చేశారంటూ మాజీ జెడ్‌పిటిసి బీద గిరిధర్ జగన్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని రాయిపేట దళితవాడలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో భూమి కొనుగోలు పథకాన్ని ప్రవేశపెట్టి దళితులకు భూములిప్పించి న్యాయం చేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో ఈ గ్రామానికి చెందిన 30 మంది దళితులు తీవ్రంగా నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విదేశీ విద్య, ఎస్‌సి కార్పొరేషన్ నిధులు అంతా దారి మళ్లించారని ధ్వజమెత్తారు. నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అంటుతూ సామాన్యుడు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. త్వరలో ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి తప్ప ఇంకేమీ లేదని తెలియజేశారు. కార్యక్రమంలో బండి శ్రీనివాసులు రెడ్డి, బుల్లా కృష్ణారెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, అరగల రమణయ్య, షేక్ నజీర్‌బాషా, చంతాటి రాజశేఖర్ బాబు, కావలి జగన్మోహన్ రావు తదితరులున్నారు.

**ప్రజాశక్తి-కావలి** : కావలి పట్టణ 38వ వార్డులో శనివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను అర్థమయ్యేలా వివరించారు. ముఖ్యంగా వార్డు ప్రజలు వైసిపి నాయకులంటే భయపడుతున్నారని, ప్రజలు సమస్యలపై అడిగితే వారికి వచ్చే సంక్షేమ ఫలాలను ఎక్కడ ఆపివేస్తారోనని భయపడుతున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ సరిగాలేదని, ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వారి కార్యాచరణ లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి కంచర్ల రఘు, యూనిట్ ఇన్‌ఛార్జి వేటూరి శివ, వార్డు అధ్యక్షులు బెజవాడ రవీంద్ర, జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షులు మల్లి రమణయ్య, 31వ వార్డు పార్టీ ఇన్‌ఛార్జి మంచాల ప్రసాద్, నెల్లూరు పార్లమెంటు యువత అధికార ప్రతినిధి జంపాని వంశీ గౌడ్, జిల్లా బిసిసెల్ అధికార ప్రతినిధి బెజవాడ మనోజ్, ఉపాధ్యక్షులు కరసాల భాస్కర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఇంటూరి భాస్కర్ నాయుడు, ద్రోణాదుల వెంకట్రావు, పల్లపు మోహన్, తదితరులున్నారు.

## కంప్యూటర్ వితరణ

**ప్రజాశక్తి-ఉదయగిరి**

మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి యుటిఎఫ్ కార్యాలయానికి కంప్యూటర్ వితరణ చేశారు. శనివారం స్థానిక బాలాజీ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయానికి మన ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి యుటిఎఫ్ మండల స్థాయి నాయకులు ఉపాధ్యాయులతో కంప్యూటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నిష్పక్షపాతంగా ఉపాధ్యాయుల పక్షాన నిలబడి ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ను ఆయన అభినందించారు. మరి ఏదైనా సహకారం కావాలన్నా కూడా మన ఫౌండేషన్ అందుబాటులో ఉంటుందని అండదండగా ఉంటుందన్నారు. అనంతరం మన్నేటి.వెంకటరెడ్డిని శాలువా, పూలమాలాలతో ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

## అంగన్‌వాడీ వర్కర్ మల్లిక మృతి

**ప్రజాశక్తి-కావలి**

కావలి ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు, బోగోలు మండలం జెపి గూడూరు సెక్టారు, కొండ బిట్రగుంట సెంటరు, అంగన్ వాడీ వర్కరు మల్లిక(40) అకస్మాత్తుగా అనారోగ్యంతో శనివారం చెన్నయ్‌లో మరణించారు. ఆమె మృతికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ నుండి నాయకులు షేక్.రెహనా బేగం సంతాపం తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ప్రకటనలో తెలిపారు.

## రిలయన్స్ మార్ట్ ప్రారంభం

**ప్రజాశక్తి-కందుకూరు**

రిలయన్స్ రిటైల్ నుండి పెద్ద ఫార్మాట్ సూపర్ మార్కెట్, స్మార్ట్ బజార్ కందుకూరు రాజ్ థియేటర్ ప్రాపర్టీలో తన కొత్త స్టోర్‌ను ప్రారంభించింది. మొదటి స్టోర్ ప్రారంభంతో స్మార్ట్ బజార్ వినియోగదారులకు పెద్ద పొదుపు, మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. రిలయన్స్ రిటైల్, తన వివిధ కిరాణా ఫార్మాట్లతో ధరల శ్రేణితో రోజు.. ఇంకా ప్రత్యేక సందర్భాల్లో తన వినియోగదారుల అవసరాలను తీరుస్తూనే ఉంది. స్మార్ట్ బజార్ తన విస్తృత శ్రేణి ఆఫర్, వినియోగదారునికి సమీపంలోనే పెద్ద ఫార్మాట్ సూపర్ మార్కెట్ విభాగంలో అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అందిస్తూనే ఉంది.

## విడవలూరు ఎస్ఐ బదిలీ

**ప్రజాశక్తి-విడవలూరు**

విడవలూరు ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్.ఆనంద భాస్కర్‌బాబు బదిలీపై నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్‌కు శనివారం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నెల్లూరు విఆర్ నుండి ఎం ఆంజనేయులు విడవలూరు ఎస్ఐగా వస్తున్నట్లు తెలిపారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్**

ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.3.20 లక్షల ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల ను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి శనివారం అందజేశారు. నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఈ సందర్భంగా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఓ వైపు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎన్నో సేవలను అందజేస్తుందని, దాంతోపాటు ఇంకా ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆదుకోవడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డికి, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

# 8న లౌకిక భారత సభ

**ప్రజాశక్తి-కావలి**

స్వాతంత్ర్య అమరవీరుల స్ఫూర్తితో ఫిబ్రవరి 8వ తేదీన నెల్లూరు నగరంలో లౌకిక భారత సభ జరుగుతుందని, ఈ సభకు విద్యార్థులు భారీ స్థాయిలో హాజరుకావాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సునీల్ పిలుపునిచ్చారు. ఈ సభకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం జేబీ కాలేజీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశం సర్వనాశనం అయిపోయిందన్నారు. విద్య, వైద్యాన్ని అంగట్లో సరుకులాగా కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం చేసే మత విద్వేషాలను, విద్యార్థులు పోరాటాల ద్వారా ఎదుర్కోవాలన్నారు. విద్యార్థులు హక్కుల కోసం బిజెపి ప్రభుత్వం చేసే తప్పుడుప్రచారాలను నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. మహిళలపై జరిగే అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. అందుకోసం ఈ సభ ఉపయోగపడుతుందన్నారు. పి.డి.ఎస్.యు కావలి నియోజక ఇన్‌ఛార్జ్ ఎం.శ్రావణ్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువును దూరం చేసే చట్టాలు తీసుకొస్తుందని తెలిపారు. హిందూ, ముస్లిం మధ్య మత సలహాలు పెట్టి జై శ్రీరామ్ అనాలని దేశంలో రాముడే దేవుడు అంటూ హిందూ మతోన్మాదాన్ని రుద్దుతుందన్నారు. అందువల్ల దేశంలో విద్యార్థులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కనుక నియోజకవర్గ సంబంధించిన విద్యార్థులు నెల్లూరులో జరిగే లౌకిక భారత సభకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు సభ్యులు నవీన్, ప్రవీణ్, వెంకటేష్, హరి పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## 'యువగళం'లో శ్రీదేవిచౌదరి

**ప్రజాశక్తి-కావలి** : చిత్తూరు జిల్లాలో జరుగుతున్న టిడిపి జాతీయ ప్రధాన )కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో కావలి వాసి, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి పాల్గొన్నారు. 100 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనకు రాఖీ కట్టారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల విజేత రెడ్డి, వరలక్ష్మి, కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజకుమార్‌చౌదరి పాల్గొన్నారు.

## చిన్నారులకు అండగా నిలుస్తాం..

**ప్రజాశక్తి-ఉదయగిరి**

తాను ఉన్నంత వరకు చిల్డ్రన్ హోమ్ పిల్లలకి అండదండగా నిలుస్తామని జిల్లా జాయింట్ సెక్రెటరీ కరంతుల్లా భాషా పేర్కొన్నారు. శనివారం స్థానిక స్టేట్‌పేట సెయింట్ మార్క్స్ చిల్డ్రన్ హోమ్ పిల్లలకు బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అసోసియేషన్‌తో రిఫ్రిజిరేటర్‌తో బ్యాగులు దుప్పట్లు అందజేశారు. మరో 10 సీలింగ్ ఫ్యాన్లు కూడా కొనుగోలు చేసి అమరుస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ షేక్.మస్తాన్ వలీ మాట్లాడుతూ చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఐటిఐ వెటర్నరీ విద్యను విద్యార్థులు అభ్యసించడంతోపాటు రబ్బీ గేమ్‌లో రాష్ట్రస్థాయి ఆటగాళ్లు జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన వాళ్లు ఉన్నారని తెలిసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. చిల్డ్రన్ హోమ్‌కు ప్రభుత్వపరంగా ఏదైనా సహకారం అవసరమైతే తప్పకుండా చేస్తానని హామీనిచ్చారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ స్నేహితుల సహకారం విద్యార్థులకు కావాల్సిన ఉపకరణాలు అందించానని పిల్లల కోసం మరెన్నో సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తాను ఉన్నంతవరకు చిల్డ్రన్ పిల్లలకి అన్నదండగా నిలుస్తానన్నారు. ఎఎస్ఐ శ్రీనివాసులు, హోమ్ ప్రెసిడెంట్ లక్కినేని.అశోక్ కుమార్, విద్యాసాగర్, రాజీవ్, విక్రమ్, సందీప్, ఆసిఫ్, జెన్నీ పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న జిల్లా రాజకీయం

**ప్రజాశక్తి-నెల్లూరు :** తన ఫోన్ ట్యాపింగ్ చేశారనీ, విశ్వాసం, నమ్మకం లేని దగ్గర తాను ఉండలేనూ.. అని అంటూ రూరల్ నియోజకవర్గ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వాఖ్యలు చేయడంతో జిల్లా రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. కొద్ది రోజుల ముందు వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నారంటూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నా వద్దంటూ అధిష్టానం షరతులు విధించింది. అంతే కాకుండా వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నేదుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆనం రామనారాయణరెడ్డి సెక్యూరిటీని తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నియమించడంతోపాటు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి సెక్యూరిటీని తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెంట తాను పయనిస్తానంటూ నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్ ప్రకటించింది. మరో ఇద్దరు వైసిపి కార్పొరేటర్లు తాము రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అడుగుజాడల్లోనే పయనిస్తామంటూ ప్రకటనలు చేశారు. కలిగిరి మండలం నాగసముద్రం ప్రాంతంలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఈ ప్రాంతంలో రోడ్లు వేయాలంటే నిధులు లేవని, తన నియోజకవర్గ పరిధిలో రోడ్లు వేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారంటూ చెప్పడంతో స్థానికులు ఒకింత ఆశ్చర్యానికి గురిచేశాయి. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీపథకానికి నిధులు కోత విధించిందంటూ, వ్యవసాయ రంగాన్ని ఒక పథకం ప్రకారం కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందంటూ వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, ఏపి రైతు సంఘం, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నగరంలో నిరసన కార్యక్రమం చేపట్టాయి. గత ఏడాది అక్టోబర్ 15వ తేదీన ఇంటిలో ఎవరూ లేని సమయంలో 9వ తరగతి చదువుతున్న బండారు మేఘన అనే బాలికపై వరుసకు మేనమామ అయిన వ్యక్తి అత్యాచారయత్నం చేయడంతో చెన్నయ్‌లోని అపోలో వైద్యశాలలో చికిత్సలు పొందుతూ 1వ తేదీన మృతి చెందింది. బాలిక మృతికి సంతాపంగా మహిళా సంఘాలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నివాళులర్పించాయి.

వీక్షణం

# ఉదయగిరి అభివృద్ధి మేకపాటితోనే సాధ్యం

**ప్రజాశక్తి-ఉదయగిరి**

జిల్లాలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గమైన ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్థాని, ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోనే 8 మండలాలు ఉన్న పెద్ద నియోజకవర్గం అని ప్రతిమూల మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి తెలుసని, నాలుగు సార్లు ఎం.ఎల్.ఎ.గా గెలిచిన అనుభవంతో పాటు, ఉదయగిరి ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు సైతం తారు రోడ్లు వేయించిన ఘనత మేకపాటి దేనని గుర్తు చేశారు. అలాగే తాగునీరు, సాగునీరు ఈ ప్రాంతానికి అందించాలనే దృఢ సంకల్పంతో వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ఉదయగిరి దుర్గని పర్యాటక కేంద్రం చేయడానికి పలుమార్లు ఢిల్లీ వెళ్లి పర్యాటక శాఖ అధికారులకు విన్నవించారని పర్యాటక ప్రాంతం చేయుటకు ఎం.ఎల్.ఎ. చంద్రశేఖర్ రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఉదయగిరి ఆనకట్టను సుందరికరించి పార్క్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు మేకపాటి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఉదయగిరిలో అగ్రికల్చర్ యునివర్శిటీ ఏర్పాటుకు మేకపాటి సోదరులు కృషి చేస్తున్నారని యునివర్శిటి వస్తే ఈ ప్రాంతం రూపు మారిపోతుందని అలాగే మేకపాటి శాశ్వత శాసనసభ్యులుగా ఉండడానికి ఈ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.



## గడపగడపకు మన ప్రభుత్వం

**ప్రజాశక్తి-సంగం** : మర్రిపాడు గ్రామంలోని ఎస్‌సి కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. బాబాయ్ మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కుమార్తె మేకపాటి అనన్యా రెడ్డి పాల్గొన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి, మేకపాటి అనన్యా రెడ్డిలకు వైసిపి నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## పదవీకాలం పొడిగింపు

**ప్రజాశక్తి-సంగం** : మండలంలోని సంగం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ పదవీ కాలం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశా రు. కమిటీని పెద్దలు మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీస్సులతో పందిళ్లపల్లి శివకుమార్ రెడ్డి చైర్మన్‌గా ఎం.నాగభూషణం, ఎస్.వేణులను సభ్యులుగా నియమించారు.